Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్


జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 162 | Friday : 06.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :162 | శుక్రవారం 6 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774



# నెక్స్ట్ ఎవరు?

## వైసీపీ నేతలకు జూన్ భయం?

- మరోవైపు జూన్ నెలలో మద్యం కుంభకోణానికి సంబంధించి కీలక అరెస్టులు ఉంటాయని ప్రచారం
- ప్రస్తుతం వల్లభనేని వంశీ మోహన్, కాకాని గోవర్ధన్ రెడ్డి, /నందిగాం సురేష్ వంటి నేతలు జైల్లోనే గడుపుతున్నారు
- పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు, మాజీ మంత్రి పేర్ని నాని, కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.
- మరి ఎంతమంది అరెస్ట్ అవుతారో చూడాలి.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు, మాజీ మంత్రి పేర్ని నాని, కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే కొందరు ముందస్తు బెయిల్ పొందారు. ముందస్తు బెయిల్ దక్కని వారు అజ్ఞాతంలోకి వెళ్ళిపోతున్నారు. జరుగుతున్న పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు జూన్ భయం పట్టుకుందా? ఈ నెలలో కీలక అరెస్టులు ఉంటాయని తెలుస్తోందా? పక్కా ఆధారాల సేకరణలో కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందా? కీలక నేతల అరెస్టులు ఉంటాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ప్రస్తుతం వల్లభనేని వంశీ మోహన్, కాకాని గోవర్ధన్ రెడ్డి, /నందిగాం సురేష్ వంటి నేతలు జైల్లోనే గడుపుతున్నారు. ఇప్పట్లో వారికి బెయిల్ వచ్చే అవకాశం కనిపించడం లేదు. మరోవైపు జూన్ నెలలో మద్యం కుంభకోణానికి సంబంధించి కీలక అరెస్టులు ఉంటాయని ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు, మాజీ మంత్రి పేర్ని నాని, కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే కొందరు ముందస్తు బెయిల్ పొందారు. ముందస్తు బెయిల్ దక్కని వారు అజ్ఞాతంలోకి వెళ్ళిపోతున్నారు. జరుగుతున్న పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ముఖ్యంగా మద్యం కుంభకోణం ఏపీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. - మిగతా3లో



## కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు వార్నింగ్

- తొక్కిసలాటను సుమోటగా తీసుకున్న కోర్టు
- కనీస వసతులు లేకుండా ఈవెంట్ ఎవరు ఎలా నిర్వహించారు
- ప్రాథమిక దర్యాప్తు తర్వాత వివరాలు వెల్లడించాలి

## త్వరలోనే బాలికా రక్షక టీం



- మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి సీతక్క
- ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తాం
- జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు
- ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారు.
- బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు
- స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయి

## అమ్మ పేరుతో మొక్క నాటండి

- కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక పిలుపు
- వాతావరణ మార్పులపై పోరాటానికి, భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు నాటడమే శరణ్యం



- మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలి
- వాతావరణ మార్పులపై పోరాటం చేయాల్సిన అవసరం ఉంది



## 'పహల్గాం' దోషులను ఇంకా పట్టుకోలేదు

- కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్
- అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రవాదులను ఇంకా పట్టుకోలేదు
- ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి ఇప్పటికీ న్యాయం జరగలేదు



## పర్యావరణాన్ని కాపాడడానికి కృషి చేయాలి


- ఆక్సిజన్ పెట్టుకొని పోయే పరిస్థితి వస్తుంది.
- మొక్కలు నాటకపోతే భవిష్యత్‌లో ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి
- మంత్రి పొన్నం ప్రభాకర్
- కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయి
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలి.. వాటిని సంరక్షించుకోవాలి
- ప్రపంచ స్థాయి కాంపిటీటివ్ స్కిల్స్ ఉండే ఎడ్యుకేషన్ వచ్చింది.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని - మిగతా3లో

## అలా చేయడం విద్యార్థిని మానసికంగా వేధించడమే: ఢిల్లీ హైకోర్టు

- ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం
- డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదు






## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ

- కాల్పుల్లో అగ్రనేత మృతి
- బీజాపూర్ జిల్లాలో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నరసింహ అలియాస్ సుధాకర్ మృతి
- పరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్టల పేరుతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం చర్యలు

## స్వర్ణాంధ్ర అంటే ఆదాయం మాత్రమే కాదు..

# ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ

- ప్రధాని మోదీ సూచనలు పరిగణలోకి తీసుకోండి
- గత ప్రభుత్వంలో సీఎం హెలికాప్టర్‌లో వస్తున్నా చెట్లు నరికేశారు: చంద్రబాబు
- అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలి
- ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది.
- మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి.




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

నేడు ఒక్కరోజే కోటి మొక్కలు నాటుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అమరావతి పరిధి అనంతవరం ఏడీసీఎల్ పార్కులో 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రి నారాయణతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు. "రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలి. గత ప్రభుత్వం చెట్లు నరకడం తప్ప సంరక్షించింది లేదు. అప్పుడు సీఎం హెలికాప్టర్‌లో వస్తుంటే కూడా చెట్లు నరికారు. అలా నరికితే కొన్ని దేశాల్లో జైల్లో పెడతారు. మొక్కలు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది? స్వర్ణాంధ్ర అంటే - మిగతా3లో

## రోడ్డు ప్రక్కనున్న చెట్లను కొట్టేసిన వైకాపా నాయకుడు



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 05:**
పలమనేరు నియోజకవర్గం పరిధిలోని గంగవరం మండలం కీలపల్లి గ్రామపంచా యతీ బాలేపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు అగ్రకుల అహంకారంతో నాలుగు రోడ్లు నుండి పుంగనూరు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా తైలంచెట్లను అదే గ్రామానికి చెందిన,వ్యక్తి పంచాయతీరాజ్ అధికారులను అటవీశాఖ అధికారులను గుప్పెట్లో పెట్టుకుని ప్రభుత్వానికి సంబంధించిన తైలం చెట్లను పట్టపగలే నరికి కర్ణాటకరాష్ట్రానికి చెందిన, ఓ కలప వ్యాపారానికి ప్రభుత్వం సంబందించిన తైలం చెట్లను అప్పనంగా అప్పగించారు. ఈ విష యాన్ని రెవెన్యూఅధికారులు కానీ అటవీశాఖ అధికారులు గాని పంచాయతీ రాజ్ అధికారులు కానీ దృష్టికి తీసుకు వెళ్ళామని, ఈ సందర్భంగా మీడియాతో తెలిపారు. పంచాయతీరాజ్‌కు సంబంధించిన తైలం చెట్లను కూలీలు దగ్గర చెట్లు నరికివేసి ప్రభుత్వానికి సంబంధించిన తైలం చెట్లను మా భూమియజమాని దగ్గర ఉండి ఆ చెట్లను నరికివేసి కర్ణాటకకు తరలించారు. ఈ విషయం మీడియాకు సమాచారంరావడంతో వివరాలు తెలుసు కున్న తర్వాత నిన్నటి దినం కేలపల్లి క్రాస్ బాలేపల్లి వద్ద పంచాయతీరాజ్ సంబంధించిన తైలం చెట్లను ఆ వ్యక్తిదగ్గర ఉండి మిషన్లతో వృక్షాలను కోపించి అధికారులు అక్రమ వ్యాపారులు, కుమ్మక్కై అదే కలపను కర్ణాటకకు తరలించారు.ప్రభుత్వం సమస్యలను తైలం చెట్లను నరికి వేశారని మీడియాకు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగింది. విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుపై బాలే పల్లి గ్రామానికి ఆ వ్యక్తి నానా దుర్భాష లాడి దాడికి పాల్పడడం జరిగిందని సందర్భంగా వీడియోతో తెలిపారు.

## వి.కోట ఘటనచాలా బాధాకరం

### విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



**పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్05:**
వీ.కోట మండలం కృష్ణాపురం పంచాయతీ మోట్లపల్లికి చెందిన ముగ్గురు యువకులు చెరువులో ఈతకు వెళ్లి మృతి చెందడం చాలా బాధాకరమని పలమనేర్ ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ముఖ్యమైన కార్యక్రమంపై బయట ప్రాంతంలో ఉన్న ఆయన స్థానిక టీడీపీ నేతల ద్వారా మోట్లపల్లికి చెందిన కుషాల్, నిఖిల్, జగన్‌లు సరదాగా ఈతకెళ్లి మృతి చెందిన విషయం తెలుసుకొని దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ సందర్భంగా బాధితులకు అండగా ఉండాలని నాయకులకు ఆయన ఆదేశించారు. అదే విధంగా మృతుల కుటుంబీకులకు తన సంతాపాన్ని తెలియజేసి సానుభూతిని వ్యక్తపరిచారు.

## ప్రభుత్వ కళాశాలలో మొక్కలు నాటిన ప్రిన్సిపాల్



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 05:**
జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల చౌడేపల్లి నందు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటటం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయప్రకాశ్ మాట్లాడుతూ మానవుడి మనుగడకు చెట్లు ప్రాణధారం అని ప్రతి ఒక్కరూ చెట్లు నాటలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ఇంచార్జ్ బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయకొండలో ఘనంగా వనమహోత్సవం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 05:**
పర్యావరణ దినోత్సవం సందర్భంగా శక్తి క్షేత్రం బోయకొండలో అటవీ శాఖ పార్కులో అటవీ రెవెన్యూ శాఖల సంయుక్తంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోయకొండ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హనుమంతు ఎంపీడీవో లీల మాధవి అటవీ శాఖ అధికారులు బోయకొండ సుబ్బు,రెడ్డి, మణి, గంగాధర్, బోయకొండ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగ డే నిర్వహణకు బోయకొండలో స్థల పరిశీలన

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 05:**



ఈనెల 9న యోగా డే నిర్వహించేందుకు పలమనేరు ఆర్డీవో భవానిఆధ్వర్యంలో శక్తి క్షేత్రం బోయకొండలో స్థలాన్ని పరిశీలించారు. తొలుత ఆర్డీవో భవాని కుటుంబ సభ్యులతో అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం గోశాలవద్ద దాదాపు 2300 మంది యోగాసనాలు వేసే విధంగా సరిపడా స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్య క్రమంలో తాసిల్దార్ హనుమంతు ఎంపీడీవో లీలా మాధవి బోయకొండ ఆలయ ఈవో ఏకాంబరం వెలుగు ఏపీఎం సుబ్రహ్మణ్యం సూపరిండెంట్ రామనాథం రత్నారెడ్డి సుధాకర్ భాస్కర, మునిరాజా దిగుపల్లి పంచాయతీ సెక్రెటరీ పవన్ కుమార్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మూగబోయిన మోట్లపల్లి గ్రామం

## గ్రామస్తుల్లో కట్టలు తెంచుకున్న కన్నీరు





**వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 05:**
చిత్తూరు జిల్లా పలమనేరునియోజక వర్గం వీ.కోట మండలం కృష్ణాపురం పంచాయతీ మోట్లపల్లిగ్రామంలో ఎటు చూసిన బరువులుఎక్కిన హృదయాలు.. బైర్లు కమ్మిన కళ్ళు.. కనిపించినాయి. వివరాల్లోకి వెళితే,గ్రామంలో ముగ్గురు హైస్కూల్ విద్యార్థులు ఈత సరదా తీర్చు కోవడానికి చెరువులోకి వెళ్లి ప్రమాదవ శాత్తు చెరువులోని నీటి గుంటలో మునిగి పోయి మరణించినారు. మరణించిన వారిలో ఇద్దరు అన్నదమ్ములు మరో అబ్బాయి వరసకు తమ్ముడు ఈ ముగ్గురు ఒకే కుటుంబానికి చెందినవారు కావడం, మరోఘోరం. ఈ ఘోరాన్ని చూసిన గ్రామస్తులు తల్లిదండ్రులు సమీప బంధువులు వారి రోదనలు ఆకాశాన్ని అంటునాది. సమాచారం తెలుసుకున్న వీకోటమండల పోలీస్ శాఖ, రెవెన్యూశాఖ, ఆశ వర్కర్లు ఘోరం జరిగిన స్థలానికి చేరుకొని విచా రించగా, సుమారు 11:30గంటల సమయంలో ఈ విద్యార్థులు అన్నదమ్ములు ఈత సరదా కోసం చెరువులోకి దిగిన విషయాన్ని సమీప గట్టు ప్రాంతంలో ఉన్న వారు చూసినట్లు కొంతసమయం తర్వాత వాళ్ళు ఎవరో కనిపించకపోతే గట్టు పైన ఉన్నవారు వెంటనే కేకలు వేయడంతో ఆ చుట్టుపక్కల పొలాల్లో వ్యవసాయ పనులు చేస్తున్న రైతులు గమనించి సంఘటనా స్థలానికి చేరుకొని విచారించగా అక్కడ ఉన్న వారు తెలిపిన సమాచారం మేరకు రైతులు వెంటనే చెరువులోనికి దిగి గాలించగా ఒకరి తర్వాత ఒకరు వరుసగా ముగ్గురు విద్యా ర్థుల శవాలు బయటపడడంతో గ్రామములో దుఃఖం కట్ట తెంచుకుంది. మరణించిన వారు కుషాల్, నిఖిల్, జగన్‌గా గుర్తించినారు. మోట్లపల్లి గ్రామంలో జరిగిన దుర్ఘటన చిత్తూరు జిల్లా ఇన్చార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికు తెలిసిన వెంటనే... ఆయన ఇది ఎంతో దురదృష్టకంమైన విషయమని తమను ఈ విషయం కలిసి వేసిందని, విద్యార్థులకు, వారి కుటుంబాలకు సంతాపం తెలియజేసినారు. గ్రామాల్లో సెల వల రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు పసిపిల్లలపై తమ దృష్టి సారించాలని తెలియజేసినారు. స్థానిక అధికారులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడి ఘటనపై పూర్తి వివరాలు అడిగితెలుసుకున్నారు. మోట్లపల్లి గ్రామంలో జరిగిన దుర్ఘటన గురించి స్థానిక శాసన సభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి స్థానికంగా ఉన్న తెదేపా నేతలకు ఫోన్ చేసి జరిగిన సంఘటన గురించి తెలుసుకొని విచారం వ్యక్తపరి చినారు. తను ముఖ్యమైన కార్యక్రమాల పై బయట ప్రాంతంలో ఉన్న... విషయం తెలుసుకొని దిగ్భ్రాంతికి గురై, మృతి చెందిన ముగ్గురు విద్యార్థులకు సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్త పరిశినారు. వీకోట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమ శేఖర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది. సంఘటనా స్థలంలో ఉండుకొని తదుపరి జరగాల్సిన కార్యక్ర మాలను దగ్గర ఉండి త్వరగా జరిగే విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందించినారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై జనసేన సంబరాలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 05:**
కూటమిప్రభుత్వం ఏడాది సుపరిపాలన పై జనసేన తెలుగుదేశంపార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. సాయంత్రం దీపావళి వేడుకలు నిర్వహించారు. తెదేపా, జనసేనపార్టీ నాయకులు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాణాసంచా పేల్చి అరాచకపాలన అంతానికి ప్రత్యేకగా సంబరాలు చేసుకున్నారు. పీడ విరగడై ఏడాదిపూర్తయిన వేల కూటమి ప్రభుత్వం సుపరిపాలనతో ప్రజ లందరూ ఆనందోత్సవాలలో ఉన్నారని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గందోడి చరణ్ రాయల్ నరేష్ రాఖి గణశ్యాం మురళి మునీంద్ర సురేష్ నాగార్జున అనిల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్తీక్ హరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

### బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్ పిలుపు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 05:**
మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం అని బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజు పిలుపు నిచ్చారు. గురువారం కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజ్ మాట్లాడుతూ నేటి పారిశ్రామికీకరణ యుగంలో పర్యావరణం గురించి ఆలోచించడం చాలా ముఖ్యమని కొన్ని దశాబ్దాలుగా చెట్లను విచక్షణా రహితంగా నరకడం వలన పర్యావరణం దిగజారి పోయిందని ఫలితంగా పర్యావరణంలో భారీ మార్పులు వస్తున్నాయని వివరించారు. ప్రపంచం మొత్తం క్షీణిస్తున్న పర్యావరణ సమతుల్యత, పెరుగుతున్న కాలుష్యంతో పోరాడుతోందని తెలిపారు. ఇలాంటి తీవ్రమైన సమస్యను పరిష్కరించేందుకు పర్యావరణ పరిరక్షణ ప్రధాన బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్, ప్రిన్సిపల్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్, ఆర్ అండ్ డి డైరెక్టర్ కోదండరామయ్య, లైబ్రరియన్ శరవణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాధవన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గంగాధరం, వీఆర్వో ప్రవీణ్ కుమార్, విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

### కేంద్రం ప్రభుత్వం కాంపోసిట్ రీజినల్ సెంటర్ సిఆర్‌సి వారి ఆధ్వర్యంలో

## దివ్యాంగులకు మెగా జాబ్‌మేళా



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 05:**
కేంద్రం ప్రభుత్వం కాంపోసిట్ రీజినల్ సెంటర్ సిఆర్‌సి వారి ఆధ్వర్యంలో కుప్పం లయన్స్ క్లబ్ వారి సహకారంతో విక్టరీ బధిర పాఠశాల చిన్నశెట్టిపల్లి నందు ఈనాడు దివ్యాంగులకు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఇందులో దివం గులైన 18సంవత్సరాలు నిండిన వారికి వివిధ వృత్తులలో శిక్షణ,ఉపాధి కల్పన కొరకు ఈ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపునకు చిత్తూరు జిల్లా నలుమూలల నుండి దాదాపు 82 దివ్యాం గులు హాజరై, ఈ శిక్షణా తరగతులకు నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఆర్సి స్కిల్ డెవలప్మెంట్ రీహాబిలిటేషన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ దేవి ప్రియ మాట్లాడుతూ దివ్యాంగులు వాళ్ల కాళ్లపై వాళ్లునిలబడాలని, ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న దివ్యాంగుల కోసం కేంద్ర ప్రభుత్వం నైపుణ్య శిక్షణ, ఉద్యోగకల్పన కోసం ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయబడుతున్నది. కావున దివ్యాంగులు అందరూ దీనిని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్, మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్,సెక్రెటరీ సెంథిల్ కుమార్, కోశాధికారి చరణ్, సభ్యులు పీజీ సెల్వం, డాక్టర్ కృష్ణమూర్తి, స్పందన్ ఇతర స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు. అదేవిధంగా దూర ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులకు హర్షధర్మ తేజ, కుటుంబసభ్యులు భోజన సదుపాయం కల్పించారు.

### ఘనంగా వ్యవసాయమార్కెట్ యార్డ్ చైర్మన్‌గా

## మణేసముద్రం ఆశ్వత్త నారాయణరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం.




**హిందూపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 05:**
ఉమ్మడి అనంతపురం జిల్లాలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ యార్డ్ హిందూపు రంలో ఉండడం అటువంటి వ్యవసాయ మార్కెట్‌కు చైర్మన్‌గా మణేసముద్రం అశ్వత్త నారాయణరెడ్డి గురువారం ప్రమాణ స్వీకారోత్సవం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు టీడిపి హిందూ పురం కోఆరినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పిఏలు వీరయ్య, బాలాజీ, మున్సి పల్ చైర్మన్ రమేష్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్, అంజప్ప,నాగరాజు, బేవినహల్లి ఆనంద్ కుమార్, దేమకేతేపల్లి అంజనప్ప, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ,మాజీ సర్పంచ్ చెన్నమ్మ, శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చొరవతో హిందూపురం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి దిశలో పయనిస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత నారాయ ణరెడ్డి నిరంతర కృషితో రైతులకు మెరు గైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ చంద్రమౌళి నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్ లందరికీ దుశ్శాలువాలు కప్పి పూల హారాలు వేసి ఘనంగా సన్మానించారు.అనంతరం సభ్యుల చేత బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. నూతన సభ్యులకు కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్లుగా వెంకటలక్ష్మి మాళక్క, రాధ, శాంతలక్ష్మి, నరసింహులు తదితర డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు,మండి మర్చంట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర అంటే ఆదాయం మాత్రమే కాదు..

# ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ

-మొదటిపేజీ తరువాయి

ఆదాయం మాత్రమే కాదు.. ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికే పెద్ద సవాల్‌గా మారింది. దీంతో వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. పద్మశ్రీ వనజీవి రామయ్య నా వద్దకు ఎప్పుడు వచ్చినా.. మొక్క తీసుకుని వచ్చేవారు. ఆయన్ను అందరం స్మరించుకోవాల్సిన అవసరముంది. ఇవాళ 16 రకాల మొక్కలు నాటాం. మూడేళ్ల వరకు మనం మొక్కను కాపాడితే తర్వాత అదే పెరుగుతుంది. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కూడా పర్యావరణ పరిరక్షణలో కీలకమైంది. స్వర్ణాంధ్ర అంటే కేవలం ఆదాయం పెంచడం మాత్రమే కాదు. ఆరోగ్యం, పర్యావరణాన్ని రక్షించుకోవడమూ అందులో భాగమే. నా మనసుకు బాగా దగ్గరగా ఉండే సబ్జెక్ట్ పర్యావరణ పరిరక్షణ. ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది. మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి. కొందరు చికెన్ వ్యర్థాలను చేపల పెంపకంలో వాడుతున్నారు. చేపలకు చికెన్ వ్యర్థాలు వేస్తే... అనారోగ్య సమస్యలు వస్తాయి. స్వార్థంతో కాకుండా అందరం భావితరాల కోసం బతకాలి. రాయలసీమలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోంది. చెత్త నుంచి కూడా సంపద సృష్టించే మార్గాలు ఉన్నాయి. వరి వ్యర్థాల నుంచి కూడా బయో ఫ్యూయల్ తయారు చేసే అవకాశం ఉంది. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రయత్నాలను గతంలోనే ప్రారంభించాం. తెదేపా ప్రారంభించిన ప్రయత్నాలను గత వైకాపా ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసింది. అని చంద్రబాబు అన్నారు.



### రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరం

రీసైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జూన్ 05వ తేదీ.. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం. ఈ సందర్భంగా వారు మొక్కలను నాటారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రధాని నరేంద్రమోడీ చేసిన సూచనలు సైతం పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మియావాకీ గార్డెన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలంటూ దిశానిర్దేశం చేశారు. మలేషియా, సింగపూర్, సౌత్ కొరియా, జపాన్, అమెరికాలో మియావాకీ విధానాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. పంచాయతీ రాజ్, పట్టణాభివృద్ధి, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల సమన్వయంతో ప్రతీ 15 రోజులకోసారి రీసైక్లింగ్ విధానంపై తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సైక్లింగ్‌పై మూడు ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి.. మొబైల్ వాహనం ద్వారా కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. మరోవైపు రాజధాని అమరావతిని కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఆ క్రమంలో ఆ ప్రాంతలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉండేలా నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతోంది. భవిష్యత్తులో కనీసం 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇంకా చెప్పాలంటే.. సింగపూర్, జపాన్‌తో సంప్రదించి అక్కడ ప్లాంటేషన్ ఎలా ఉందో.. అదే తరహాలో ఇక్కడ సైతం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

# త్వరలోనే బాలికా రక్షక టీం

**హైదరాబాద్ :** మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మథన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన మేధో మథన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మథన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు.

మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ



పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.

బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు. 1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

## అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో

# మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

## ప్రభుత్వ విపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడా పిడి వికాస్ మరమ్మత్

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 05:** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడాపిడి వికాస్ మరమ్మత్, ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని కుప్పంమండలం కంగుంది పంచాయ తీలోని రిజర్వ్ ఫారెస్ట్‌లో మంకీ క్యాంపులో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్లశ్రీకాంత్, కడాపిడి వికాస్ మరమ్మత్, క్యాంపులో దాదాపు 200 చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ నేటి పారిశ్రామికీకరణ యుగంలో పర్యావరణం గురించి ఆలోచించడం చాలా ముఖ్యమని కొన్ని దశాబ్దాలుగా చెట్లను విచక్షణా రహితంగా నరకడం వలన పర్యావరణం దిగజారి పోయిందని ఫలితంగా పర్యావరణంలో భారీ మార్పులు వస్తున్నాయని వివరించారు. ప్రపంచం మొత్తం క్షీణిస్తున్న పర్యావరణ సమతుల్యత, పెరుగుతున్న కాలుష్యంతో పోరాడుతోందని తెలిపారు. ఇలాంటి తీవ్రమైన సమస్యను పరిష్కరించేందుకు పర్యావరణ పరిరక్షణ ప్రధాన బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని పలుచోట్ల స్థానిక ప్రజలతో మొక్కలు నాటే ఈ కార్యక్రమంలో






ఫారెస్ట్ అధికారులు సిబ్బంది, మున్సిపల్ చైర్మన్ సిల్వరాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, సోమశేఖర్, కౌన్సిలర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నెక్స్ట్ ఎవరు

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే ఈ కుంభకోణంలో సూత్రధారిగా పరిగణిస్తున్న రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరుడు అరెస్టయ్యారు. అటు తరువాత వైసిపి హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారిగా పనిచేసిన ధనుంజయ రెడ్డి, జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ కూడా అరెస్టు కాబడ్డారు. ఇంకోవైపు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లి అరెస్టు కాకుండా తాత్కాలికంగా ఉపశమనం పొందారు. అయితే జూన్లో మద్యం కుంభకోణానికి ఎండ్ కార్డు పడుతుందని.. కీలక నేతతో పాటు ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అరెస్ట్ కావడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. అయితే నెల్లూరు జిల్లాలమైనింగ్ అక్రమాలకు సంబంధించి కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్టయ్యారు. అయితే ఆయన చాలా రోజులపాటు అజ్ఞాతంలో ఉండేవారు. న్యాయస్థానాల్లో ముందస్తు బెయిల్ దక్కకపోవడంతో ఆయన ఇతర రాష్ట్రాల్లో గడిపే వారన్న ప్రచారం ఉంది. ఈ తరుణంలో కేరళలో ఉన్న గోవర్ధన్ రెడ్డిని ఏపీ పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇంకోవైపు మాజీ మంత్రి కొడాలి నాని కి లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. విదేశాలకు పారిపోకుండా అన్ని ఎయిర్పోర్టులకు, పోర్టులకు కేంద్ర హోం శాఖ లుక్ అవుట్ నోటీసులు జారీచేసింది. ఆయన అరెస్టు ఖాయమని ప్రచారం జరుగుతోంది. పల్నాడు జిల్లాలో జంట హత్యలకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి సోదరుల హస్తం ఉందని పోలీసులు అనుమానిస్తూ కేసు నమోదు చేశారు. వారి అరెస్టు ఖాయమని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. మరోవైపు బియ్యం మాఫియాకు సంబంధించిన కేసులో మాజీమంత్రి పేర్ని నాని చుట్టూ కూడా పుచ్చు బిగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ అరెస్టులు, కేసుల నమోదు విషయంలో కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది.

## పర్యావరణాన్ని కాపాడడానికి కృషి చేయాలి.

-మొదటిపేజీ తరువాయి

సంరక్షించుకోవాలని కోరారు. తమ పిల్లలను ప్రాథమిక ఉన్నత సాంకేతిక విద్యా అందుకునే విధంగా ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్రం ఎడ్యుకేషన్ లో దేశంలోనే నెంబర్ వన్ ఉండే విధంగా ప్రభుత్వం చేస్తున్న చర్యలకు తల్లిదండ్రులు సహకరించాలి. ప్రభుత్వం రూపొందిన ప్రజల సహకారం కావాలి. ఒక కుటుంబంలో ఒక వ్యక్తి చదువుకొని ఎదిగితే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక విప్లవం వచ్చింది. ప్రజలకు సౌకర్యాలు పెరిగాయి సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చింది. ప్రపంచ స్థాయి కాంపిటీటివ్ స్కిల్స్ ఉండే ఎడ్యుకేషన్ వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ,యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకొచ్చాం. తెలంగాణ ప్రభుత్వం టీచర్ల నియామకాలు, బదిలీలు, ప్రమోషన్లు ఇచ్చింది ఇంటిగ్రేటెడ్ గురుకులాలు తెచ్చింది హాస్టల్ మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచాం. ఎడ్యుకేషన్ కు మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది. తెలంగాణ యావత్ ప్రజలకు విజ్ఞప్తి.. స్కూల్ డ్రాప్ ఔట్స్ లేకుండా సామాజిక బాధ్యతగా అందరు చదువు అందుకునే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలబడండి. తల్లిదండ్రుల విద్యను అందించేందుకు బాధ్యత గా వ్యవహరించాలి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరూ పర్యావరణాన్ని కాపాడడానికి కృషి చేయాలి. కాలుష్యాన్ని నియంత్రణ చేయడానికి మొక్కలు నాటాలి. పర్యావరణం కాపాడడానికి ప్రతి తెలంగాణ బిడ్డ మొక్కలు నాటడం తో పాటు దానిని కాపాడడానికి విధిగా దినచర్య గా తీసుకోవాలి. రాబోయే కాలానికి సమాజానికి మనం అందిస్తున్న భవిషత్ ఆస్తిగా గమనించాలి. లేదంటే భవిషత్ సమాజం క్షమించదు ఆక్సిజన్ పెట్టుకొని పోయే పరిస్థితి వస్తుంది. ఢిల్లి మహా నగరంలో నివసించే పరిస్థితి లేదు హైదరాబాద్ లాంటి మహా నగరాల్లో కాలుష్యం పెరుగుతుంది, మొక్కలు నాటడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మొక్కలు నాటడానికి హైదరాబాద్ లో 30 లక్షల పైగా మొక్కలు నాటాలని ప్లాన్ చేస్తున్నాం మొక్కలు అందు బాటులో ఉన్నాయి ఎక్కడ ఇబ్బంది లేదు. జహీరాబాద్ ప్రజా ప్రతినిధులు కోరితే వారం రోజుల్లో ఏసీ బస్సు వేస్తాం ప్రయాణికులు ఉపయోగించు కోవాలి.

## అమ్మ పేరుతో మొక్క నాటండి..

**ఢిల్లీ:** వాతావరణ మార్పులపై పోరాటానికి, భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు నాటడమే శరణ్యమని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా భారతీయ పౌరులందరూ తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లోని తన అధికారిక నివాసంలో బండి సంజయ్ మొక్కలు నాటారు. తన కార్యాలయ సిబ్బందితో కూడా మొక్కలు నాటించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు బండి సంజయ్ కుమార్. వాతావరణ మార్పులపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ కుమార్ అన్నారు. అలాగే జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు మనమంతా సామూహిక బాధ్యతగా భావించాలని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగితోపాటు ప్రతీ భారతీయ పౌరుడు 'ఏక్ పేడ్ మాకే నామ్' నినాదంతో తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. తద్వారా పర్యావరణ పరిరక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, తల్లుల అనురాగానికి, పోషణకు గుర్తుగా మొక్కలు నాటడం ఒక అర్థవంతమైన నివాళి అవుతుందని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## వేపీఈడబ్ల్యూ ఐడిసి ప్రధాన కార్యాలయంలో చైర్మన్‌గా

### పదవిబాధ్యతలు చేపట్టిన ఎస్ రాజశేఖర్





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 05:** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షే మమౌలిక సదుపాయాల కార్పొరేషన్ (ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి) ప్రధానకార్యాలయంలో చైర్మన్‌గా ఎస్ రాజశేఖర్ పద విబాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనే యులు, మాజీ మంత్రి రాష్ట్ర ఎస్సీ కార్పొ రేషన్ చైర్మన్ జవహర్,తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ,ఎండి షరీఫ్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ ముని రత్నం, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

## బిజినెస్

### అదానీ ఎయిర్‌పోర్ట్స్ హెూల్డింగ్స్‌కు రూ. 6400 కోట్ల నిధులు




తదుపరి దశ విస్తరణ కోసం వివిధ అంతర్జాతీయ ఆర్థిక సంస్థల కన్సార్షియం నుంచి 75 కోట్ల డాలర్ల (రూ.6,400 కోట్లు) నిధులు సమీకరించినట్టు అదానీ ఎయిర్‌పోర్ట్స్ హెూల్డింగ్స్ లిమిటెడ్ (ఏఏహెచ్‌ఎల్) ప్రకటించింది. కన్సార్షియంలో ఫస్ట్ అబూ దభీ బ్యాంక్, బార్‌క్లేస్, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకులున్నాయి. 40 కోట్ల డాలర్ల (రూ.3,400 కోట్లు) ప్రస్తుత రుణభారం తగ్గించుకోవడంతో పాటు విమానాశ్రయాల వ్యాపారం, ఈ వ్యాపారానికి అనుబంధంగా గల నాన్ ఏరో వ్యాపారాల విస్తరణకు ఈ నిధులు ఉపయోగించుకోనున్నట్టు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధానంగా అహ్మదాబాద్, లఖ్‌నవ్, మంగళూరు, జైపూర్, గువాహటి, తిరువనంతపురం విమానాశ్రయాలను విస్తరించనున్నట్టు పేర్కొంది. ప్రస్తుతం తమ నిర్వహణలోని విమానాశ్రయాల వార్షిక ప్రయాణికుల రవాణా సామర్థ్యం 9.4 కోట్లుండగా దాన్ని 11 కోట్లకు పెంచుతామని తెలియచేసింది. 2040 నాటికి దశలవారీగా ఈ సామర్థ్యాన్ని 30 కోట్లకు పెంచడం తమ లక్ష్యమని కంపెనీ సీఈఓ అరుణ్ బన్సల్ తెలిపారు. త్వరలోనే ప్రారంభం కానున్న నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం సామర్థ్యం తొలి దశలో రెండు కోట్లుంటుందని, దశలవారీగా దాన్ని 9 కోట్లకు చేర్చాలనుకుంటున్నామని ఆయన చెప్పారు.

### మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు



ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి.. ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. ఈ క్రమంలోనే.. తాజాగా బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి.. జూన్ 05 2025 గురువారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 99,180 ఉండగా.. 22 క్యారెట్ల ధర 90,910 గా ఉంది. 10గ్రాముల గోల్డ్ ధరపై రూ.10 మేర పెరిగింది. వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,02,100లుగా ఉంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,180గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,13,100లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,180 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,910లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,100 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,330, 22 క్యారెట్ల ధర రూ.91,060 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,02,100లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,100లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100 లుగా ఉంది.

# అమెరికా వృద్ధికి ట్రంప్ దెబ్బ




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలు ఆ దేశ వృద్ధితో పాటు ప్రపంచ జీడీపీపైనా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) వెల్లడించింది. ట్రంప్ టారిఫ్‌లతో ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక వృద్ధి నెమ్మదిస్తోందని ఓ రిపోర్ట్‌లో తెలిపింది. 2025లో అమెరికా ఆర్థిక వ్యవస్థ పెరుగుదల 1.6 శాతానికే పరిమితం కానుందని అంచనా వేసింది. 2026లో మరింత తగ్గి 1.5 శాతంగా ఉండొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం మార్చిలోని 2.2 శాతం వృద్ధి అంచనాలతో పోల్చితే ఇది చాలా తక్కువ కావడం విశేషం. 2025, 2026లో ప్రపంచ వృద్ధి రేటు 2.9 శాతానికి మందగించొచ్చని తెలిపింది. ఇంతక్రితం ఈ అంచనా వరుసగా 3.1 శాతం, 3 శాతంగా ఉంది. ముఖ్యంగా అమెరికా, కెనడా, మెక్సికో లాంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థలు నెమ్మదించడం ద్వారా గ్లోబల్ వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడనుంది. "ప్రపంచ దృక్పథం, భవిష్యతు మరింత సవాలుగా మారుతోంది. ప్రస్తుత హెచ్చు సుంకాల స్థాయిలు కొనసాగితే అవి వృద్ధి అవకాశాలను మరింత క్షీణింపజేస్తాయి. పెరుగుతున్న వాణిజ్య అడ్డంకులు, పడిపోతున్న వినిమయం, వ్యాపార విశ్వాసం, కఠినమైన ఆర్థిక పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై మరింత భారాన్ని మోపనున్నాయి." అని ఓఈసీడీ పేర్కొంది. ఇటీవలి వారాల్లో అమెరికా వాణిజ్య విధానంలో మరింత గందరగోళం చోటు చేసుకుంది. ఉక్కు సుంకాలను 50 శాతం రెట్టింపు చేయాలని ట్రంప్ నిర్ణయించిన విషయాన్ని గుర్తు చేసింది. "యూఎస్ వాణిజ్య విధాన అనిశ్చితి తీవ్ర స్థాయికి చేరింది. దీంతో ప్రతీ దేశంపై ప్రభావం పడటంతో గ్లోబల్ వృద్ధి రేటు అంచనాలకు కోత పెట్టాం. ఇది బలహీనమైన పెట్టుబడి, వినియోగానికి దారితీసింది మొత్తం ఆర్థిక కార్యకలాపాల సూచికలు దెబ్బతిన్నాయి. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరుగుతున్నాయి." అని ఓఈసీడీ చీఫ్ ఎకనామిస్ట్ అల్వరో పెరియిరా పేర్కొన్నారు.

## మార్కెట్ కుప్పకూలడం ఖాయం..
# రాబర్ట్ కియోసాకి వార్నింగ్




రచయిత రాబర్ట్ కియోసాకి ఈ వేసవిలో "చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్" సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. స్టాక్‌లు, బాండ్లకు బదులుగా బంగారం, వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తులలో పెట్టుబడి పెట్టాలని సూచించారు. సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థ నుండి దూరంగా ఉండి, స్వావలంబన పొందడంపై ఆయన దృష్టి సారించారు. అత్యధికంగా అమ్ముడైన వ్యక్తిగత ఫైనాన్స్ పుస్తకం రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి "చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్" ఈ వేసవిలో ప్రారంభమవుతుందని హెచ్చరించారు. పెట్టుబడిదారులను స్టాక్‌లు, బాండ్ల నుండి బయటకు వెళ్లి బంగారం , వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తులల్లో పెట్టుబడి పెట్టుకోవాలని కోరారు. ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ.. "నేను హెచ్చరించలేదని చెప్పకండి. నా పుస్తకం రిచ్ డాడ్స్ ప్రొఫసీ (2013)లో ఊహించినట్లుగా చరిత్రలో అతిపెద్ద క్రాష్ రాబోతోంది. క్రాష్ సమయం ఇప్పుడు, ఈ వేసవి అంతా ఉంటుందని నేను భయపడుతున్నాను." "స్టాక్, బాండ్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు లక్షలాది మంది, ముఖ్యంగా నా తరం బూమర్లు తుడిచిపెట్టుకుపోతారు" అని కియోసాకి హెచ్చరించారు. అదే సమయంలో "ముందుకు సాగే లక్షలాది మంది చాలా ధనవంతులు కావచ్చు, మీకు తెలిసినట్లుగా.. మీరు చాలా ధనవంతులు అయ్యే వారిలో ఒకరిగా ఉండాలని నేను కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఈ తిరోగమనం ఈక్విటీలు, బాండ్లకే పరిమితం కాదని కియోసాకి అన్నారు. "ఈ వేసవిలో, స్టాక్, బాండ్, రియల్ ఎస్టేట్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు.. బిలియన్ల మంది బంగారం, వెండి, బిట్‌కాయిన్‌ల వైపు చూస్తారు" అని ఆయన రాశారు. కాగితపు పెట్టుబడుల కంటే భౌతిక ఆస్తులకే తన ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ.. రేపు నేను నా స్థానిక బంగారం, వెండి డీలర్ వద్దకు వెళ్లి నిజమైన వెండిని కొనుగోలు చేస్తానని అన్నారు. కియోసాకి తన అనుచరులను తక్షణ చర్య తీసుకోవాలని కోరారు. "వెండి ధర ఔన్సుకు దాదాపు 35 డాలర్లుగా ఉంది, అంటే ప్రపంచంలో ఎక్కడైనా దాదాపు ప్రతి ఒక్కరూ.. ధనవంతులు అయ్యే అవకాశం ఉంది.. లక్షలాది మంది పేదలు అవుతారు." "రేపు మీరు ఏమి చేయబోతున్నారు.. ధనవంతులు అవుతారా లేదా పేదవారు అవుతారా? దయచేసి ధనవంతులు కావడానికి ఎంచుకోండి. జాగ్రత్తగా ఉండండి." అని అన్నారు. సాంప్రదాయ ఆర్థిక వ్యూహాల నుండి దూరంగా ఉండాలని పిలుపునిస్తూ, ఆస్తుల సేకరణ వ్యవస్థాపకత ద్వారా వ్యక్తులు స్వావలంబన పొందాలని ఆయన కోరారు.

# ఈసారి రెండో రౌండ్‌లోనే..
# వరుసగా నిరాశపరుస్తున్న తెలుగుతేజం!



ఒలింపిక్ విజేత పీవీ సింధుకు మరోసారి నిరాశే మిగలింది. ఈ సీజన్‌లో ఒక్క టైటిల్ అయినా గెలవాలనే కసితో ఉన్న ఆమె మరోసారి రెండో రౌండ్ దాటలేకపోయింది. ఈమధ్యే మలేషియా మాస్టర్స్‌లో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత షట్లర్.. ఇండోనేషియా ఓపెన్‌లోనూ ఉసూరుమనిపించింది. గెలవాల్సిన మ్యాచ్‌లో పట్టుకోల్పోయి రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. తొలి రౌండ్‌లో చిరకాల ప్రత్యర్థి నొజొమి ఒకుహరకు చెక్ పెట్టిన సింధు.. రెండో రౌండ్‌లో అదే దూకుడును కనబరచలేకపోయింది. గురువారం ఉత్కంఠగా సాగిన పోరులో వరల్డ్ నంబర్ 8 పొర్నాపవీ చౌచువాంగ్ (థాయ్‌లాండ్) చేతిలో సింధు కంగుతిన్నది. తొలి సెట్‌ను గెలుచుకున్న తర్వాత ప్రత్యర్థికి అవకాశం ఇచ్చి వెనకబడింది. 78 నిమిషాల పాటు సాగిన పోరులో 22-20, 1021, 18-21తో సింధు పరాజయం మూటగట్టుకుంది.

**సంతోషంగానే ఉన్నా..**

'నేను ఈ మ్యాచ్ కచ్చితంగా గెలవాలనుకున్నా. మూడో సెట్‌లో 16-13తో ఆధిక్యంలో ఉన్నా. కానీ, ఆ తర్వాత నియంత్రణ కోల్పోయాను. అక్కడి నుంచి పొర్నపవీ దూకుడుగా ఆడి ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే.. 18 ఆల్ చేసి పోటీలోకి వచ్చాను. ఆ సమయంలో మ్యాచ్ ఎవరైనా గెలిచే అవకాశముంది. మొత్తంగా నా ప్రదర్శన పట్ల సంతోషంగానే ఉన్నాను. ఈరోజు విజయం సాధించి ఉంటే బాగుండేది. ఈ ఓటమితో చాలా విషయాలు నేర్చుకున్నాను. ఇక త్వరలో జరుగబోయే టోర్నమెంట్‌పై దృష్టి సారిస్తాను' అని మ్యాచ్ అనంతరం సింధు తెలిపింది.

## స్పోర్ట్స్

### భారత్‌తో తొలి టెస్ట్ కోసం ఇంగ్లండ్ జట్టు ప్రకటన.. కీలక ఆటగాడు దూరం




జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా టీమిండియాతో జరుగబోయే తొలి టెస్ట్ కోసం 14 మంది సభ్యుల ఇంగ్లండ్ జట్టును ఇవాళ (జూన్ 5) ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా బెన్ స్టోక్స్ ఎంపిక? కాగా.. పేసర్ జేమీ ఓవర్టన్ దాదాపు మూడేళ్ల తర్వాత టెస్ట్ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఈ జట్టులో కీలక ఆటగాడు గస్ అట్కిన్సన్‌కు చోటు దక్కలేదు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్ సందర్భంగా అతను గాయపడ్డాడు. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న అట్కిన్సన్‌కు మూడు వారాల విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. దీంతో అతను తదుపరి టెస్ట్‌లు ఆడేది కూడా అనుమానంగా మారింది. అట్కిన్సన్ స్థానాన్ని ఇంగ్లండ్ సెలెక్టర్లు ఓవర్టన్‌తో భర్తీ చేశారు. ఓవర్టన్ 2022 జూన్‌లో ఇంగ్లండ్ తరఫున తన చివరి టెస్ట్ మ్యాచ్ (న్యూజిలాండ్) ఆడాడు. గాయాల కారణంగా ఇటీవల జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌కు దూరంగా ఉన్న పేసర్లు క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్ ఈ జట్టుకు ఎంపికయ్యారు. తాజాగా ముగిసిన ఐపీఎల్ సీజన్‌లో ఆర్సీబీ తరఫున రాణించిన జేకబ్ బేతెల్ కూడా ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు. భారత్‌తో తొలి టెస్ట్‌కు ఇంగ్లండ్ జట్టు: బెన్ స్టోక్స్ (కెప్టెన్), షోయబ్ బషీర్, జేకబ్ బేతెల్, హ్యారీ బ్రూక్, బ్రైడాన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జేమీ ఓవర్టన్, ఓలీ పోప్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్ కాగా, భారత క్రికెట్ జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. జూన్ 20, జులై 2, 10, 23, 31 తేదీల్లో ఐదు టెస్ట్ మ్యాచ్‌లు లీడ్స్, బర్మింగ్హామ్, లార్డ్స్, మాంచెస్టర్, కెన్నింగ్‌స్టన్ ఓవల్ వేదికలుగా జరుగనున్నాయి. ఈ సిరీస్‌కు ముందు భారత్ జూన్ 13-16 మధ్యలో ఓ ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ ఆడనుంది. ఇంగ్లండ్ పర్యటనలో కోసం? భారత జట్టును ఇదివరకే ఎంపిక చేశారు. ఇంగ్లండ్ పర్యటన కోసం భారత టెస్ట్ జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ , వాషింగ్టన్ సుందర్, శార్దూల? ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

# తొక్కిసలాట మృతులకు ఆర్థిక సాయం..




బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటన నేపథ్యంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు నష్ట పరిహారం ప్రకటించింది. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అదేవిధంగా గాయపడిన వారి సహాయార్థం ఆర్‌సీబీ కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. 'నిన్న బెంగళూరులో జరిగిన దురదృష్టకర ఘటన ఆర్‌సీబీ కుటుంబానికి తీవ్ర బాధను కలిగించింది. ఈ దుర్ఘటనలో మృతి చెందిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తాం. అంతేకాదు, గాయపడిన అభిమానులను ఆదుకునేందుకు ఆర్‌సీబీ కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేస్తాం' అని ఆర్‌సీబీ యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. కాగా, తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం అందచేస్తామని కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. క్షతగాత్రులకు ఉచితంగా వైద్యం అందజేయనున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం వెల్లడించారు. పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదాంతమైన విషయం తెలిసిందే. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమాన్ని వీక్షిం చేందుకు భారీ స్థాయిలో క్రికెట్ అభిమానులు తరలివచ్చారు. పాసులు, టికెట్లు ఉన్న వారినే లోపలకు అనుమతించాల్సి ఉన్నప్పటికీ తమ ఆర్‌సీబీ హీరోలను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో స్టేడియం ప్రాంగణం ఇసుకేస్తే రాలనంతగా కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143